విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 12 ఫిబ్రవరి 2025 పేజీలు : 6 వెల : 2.00

## అన్నదాతలను ఆగం చేసిన కాంగ్రెస్ సర్కార్



**-మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు...**

**లక్షెట్టిపేట ( మన వార్త రిపోర్టర్ మధు చారి)** కాంగ్రెస్ సర్కార్ పెట్టే అక్రమ కేసులకు బయపడేదే లేదని, అక్రమ కేసులకు గురయిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, అన్నదాతలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని, ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకుల పైన ఎన్ని అక్రమ కేసులు పెట్టిన బయపడేదే లేదని, కాంగ్రెస్ పార్టీ కక్షపూరితంగా వ్యవహారిస్తుందని, ఎలాంటి కార్యకర్తకు ఇబ్బంది వచ్చినా, అక్రమ కేసుకు గురైన వారికి అండగా ఉంటామని, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. పార్టీలో ఉన్న ఒక్కో కార్యకర్త వంద మంది కార్యకర్తలతో సమానమని, రాబోయే స్థానిక సంస్థలలో కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న వాళ్ళకే ప్రాధాన్యత, అవకాశాలు ఇస్తామన్నారు. ఓడిన గెలిచిన నాయకులంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైందని, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాబోయే స్థానిక సంస్థలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారన్నారు. రాబోయే రోజులన్నీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట్ మున్సిపల్ మాజీ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్, మండల అధ్యక్షులు చుంచు చిన్నయ్య, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాదం శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు అంకతి గంగాధర్, చిప్పకుర్తి నారాయణ, కలాల రమేష్, తోటపల్లి మహేందర్, కలమడుగు సిసింద్రీ, తోటపల్లి సతీష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచనపోటీలు




**కల్వకుర్తిఫిబ్రవరి 11 మనం వార్తా ప్రతినిధి**

కల్వకుర్తి డివిజన్ క్లాస్మేట్ క్లబ్ కల్వకుర్తి డివిజన్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ తోటపల్లి పాఠశాల యందుథామస్అల్వాఎడిసన్(ఎలక్ట్రికల్ బల్బు కనుగొన్న శాస్త్రవేత్త ) జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించడంజరిగింది. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించడం జరిగింది. క్లాస్మేట్ క్లబ్ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రాజేందర్ మాట్లాడుతూ పదవ తరగతిలో విద్యార్థు లు మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తేవడం అదేవిధంగా 10/10 సాధించే విధంగా చదవాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులువిజయభాస్కర్ రెడ్డి , పురం చంద్ , రమేష్ , బలరాం, క్లాస్మేట్ క్లబ్ బాధ్యులు రాజ్యలత. సమీనా మరియు రాజేందర్,మల్లేష్ ,మంజుల, పద్మ ,సరస్వతి మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు వారంలోనే షెడ్యూల్...




**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికలకు వారం రోజుల్లోనే షెడ్యూల్ రిలీజ్ అయ్యే అవకాశం కనిపిస్తున్నది. బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ తన రిపోర్ట్ను సోమవారం రోజు ప్రభుత్వానికి అందజేసింది. ఈ రిపోర్ట్ ను కేబినెట్ ఆమోదించి.. జిల్లాల కలెక్టర్లకు పంపించనుంది. కలెక్టర్లు నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి గ్రామాలవారీగా వార్డులకు..మండలాలవారీగా సర్పంచ్లకు , ఎంపీటీసీ స్థానాలకు.. జిల్లాలవారీగా ఎంపీపీ , జెడ్పీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. అనంతరం దాన్ని పంచాయతీరాజ్ శాఖకు పంపుతారు. ఈ ప్రాసెస్ పూర్తవగానే రిజర్వేషన్లపై గెజిట్ విడుదలవుతుంది. ఆ తర్వాత గెజిట్ను స్టేట్ ఎలక్షన్ కమిషన్ కు పంపిస్తే..వెనువెంటనే స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. కాగా , ఈ ప్రక్రియంతా వారంలోపే పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఓ ఉన్నతాధికారి చెప్పారు. 700 పేజీల రిపోర్ట్. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన దాదాపు 700 పేజీల రిపోర్ట్ను సీఎస్ శాంతికుమారికి డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర్రావు సోమవారం రోజు సెక్రటేరియెట్లో అందజేశారు. అనంతరం ఆ నివేదికను సీఎస్ శాంతి కుమారి ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి చేరింది. కాగా..ఎస్సీ , ఎస్టీ , బీసీ కలిపి 50 శాతం రిజర్వేషన్లను డెడికేటెడ్ కమిషన్ సిఫార్సు చేసినట్లు తెలిసింది. ఇందులోనూ 50 శాతం మహిళలకు కేటాయిస్తారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో 27శాతం ఎస్సీ , ఎస్టీలకు కేటాయించగా.. దాదాపు 23 శాతం బీసీలకు దక్కాయి. ఈసారి కూడా బీసీలకు 22 నుంచి 23 శాతం దక్కుతాయని అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు డెడికేటెడ్ కమిషన్ ను కచ్చితంగా ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు 2021లోనే ఆదేశించింది. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఎస్సీ , ఎస్టీలకు సంబంధించి 2011 జనాభా లెక్కల వివరాలు అందుబాటులో ఉండగా..బీసీలకు సంబంధించిన లెక్కలు లేవు. దీంతో ప్రభుత్వం కులగణన చేపట్టింది. కులగణన ద్వారా రాష్ట్రంలో 56.33శాతం బీసీలు ఉన్నట్లు లెక్క తేల్చి , ఆ వివరాలను డెడికేటెడ్ కమిషన్ కు అందించింది. ఈ నివేదికలో గ్రామాలవారీగా బీసీ లెక్కలు ఉన్నట్లు తెలిసింది. దీంతో వాటి ఆధారంగా ఏయే వార్డులను అనేది హాట్ టాపిక్ గా మారింది. ఈ రెండింటిలో ఏ ఎన్నిక ముందు నిర్వహించాలన్న దానిపై ప్రభుత్వం నుంచి తమకు క్లారిటీ రాలేదని..కాకపోతే ఏ ఎన్నికకు ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా రెడీగా ఉండాలంటూ ఆదేశాలున్నాయని అధికారులు చెప్తున్నారు. దీంతో అధికారులు క్షేత్రస్థాయిలో రెండు ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఎప్పుడు షెడ్యూల్ విడుదల చేసినా..రంగంలోకి దిగనున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన 15 రోజుల వ్యవధిలో పోలింగ్ నిర్వహించే చాన్స్ ఉంది. గతంలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు జరపగా..ఈ సారి మాత్రం రెండు విడతల్లో ఈ ప్రక్రియ ముగించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. నిరుడు ఫిబ్రవరి 1న సర్పంచ్ల పదవీకాలం ముగిసి , గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన నడుస్తుంది. పదవీకాలం గడువు ఆరు నెలలు ముందుగానీ , పదవీకాలం ముగిసిన ఆరునెలల లోపుగానీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ , ఈ ప్రక్రియ ఇప్పటికే ఆలస్యం కావడంతో ప్రభుత్వం రెండు విడతల్లో పంచాయతీ ఎన్నికలు , ఒకే దఫాలో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు పక్క సమాచారం.

## విపత్తుల సమయంలో ఆపదమిత్ర వాలంటీర్లు ఉత్తమ సేవలను అందించాలి




**-జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి..**

**హసన్ పర్తి ఫిబ్రవరి 11(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ లోనే శిక్షణ కేంద్రంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపదమిత్ర వాలంటీర్లకు 12 రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆపదమిత్ర వాలంటీర్లు ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఇతర శాఖల సమన్వయంతో సహాయక చర్యల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. విపత్తుల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాల నుండి కాపాడటంలో ఆపద మిత్ర వాలంటీర్లు సేవలందించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా ఆపదలో ఉన్న వారిని ఏ విధంగా రక్షించవచ్చనే మెలకువలను ఆపదమిత్ర వాలంటీర్లు శిక్షణలో తెలుసుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లా ఫైర్ అధికారి కొండం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మేము చెప్పే మెళుకువలు నేర్చుకొని ఆపద కాల సమయంలో వారిని రక్షించు కోవడానికి మరియు పక్కవారిని కూడా రక్షించుకోవడానికి,పనికి వస్తాయని అంతేకాకుండా సమాజ సేవ చేసిన వారమవుతావని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఫైర్ అధికారి కె వెంకట సతీష్ కుమార్,హాసన్పర్తి తహసిల్దార్ ప్రసాద్,సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## హైదరాబాద్ నీలోఫర్ ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఫిబ్రవరి 11, మనవార్త.**

అరుదైన శస్త్ర చికిత్స చేసి రోగిప్రాణాన్ని కాపాడారు నిలోఫర్ వైద్యులు. వికారాబాద్ జిల్లాకు చెందిన పేషంట్ వి కవిత(35)కు ఎలెక్టివ్ హిస్టరీ సిజేరియన్ ఆపరేషన్, హిస్టరీ విత్ బ్లాడర్ రిపేర్ చేశారు యూరాలజిస్ట్ డాక్టర్లు. ఈ నెల 1వ తేదీన రక్తస్రావంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్ నుండి నీలోఫర్ హాస్పిటల్ కి తరలించారు ఆమె కుటుంబ సభ్యులు. 27 వారాల గర్భవతి అయిన కవితకు ఇన్ బ్రాకెట్స్ జి ఫోర్, ప్లాసెంటా పర్క్రిటా విత్ బ్లాడర్ ఇన్వెన్షన్ అనే అరుదైన ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నారని నీలోఫర్ వైద్యులు గుర్తించారు. రోగికి ఈ 10వ తేదీన ఎలక్షన్ ఎలెక్టివ్ హిస్టరీ సిజేరియన్ ఆపరేషన్, హిస్టరీ విత్ బ్లాడర్ రిపేర్, మూత్రాశయం మీద ఉన్న అద్దె చీలికలను యూరాలజిస్ట్ వైద్యులు సరి చేశారు. ఈ క్రమంలో ఆమెకు 30 ప్యాకెట్ల రక్తం ఎక్కించినట్లు నిలోఫర్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్ రవికుమార్ తెలిపారు. ఒక కిలో బరువు ఉన్న మగ శిశువుకు జన్మనిచ్చింది. శిశువుకు ప్రస్తుతం ఎన్ఐసియు విభాగంలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం తల్లి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని నిలోఫర్ వైద్యులు తెలిపారు. ఈ అరుదైన శాస్త్ర చికిత్సలో నీలోఫర్ గైనకాలజిస్టు యూరాలజిస్టులో పాల్గొని విజయవంతంగా శాస్త్ర చికిత్సను పూర్తి చేశారని నీలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్ తెలిపారు.

# అల్వాల్ రైతుబజార్ ను ఆదర్శ మార్కెట్ గా తీర్చిదిద్దుతాం



**-ఎమ్మెల్యే శ్రీగణేష్..**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 11 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జేబీఎస్ - శామీర్ పేట్ ఎలివేటెడ్ కారిడార్ లో భాగంగా చేపట్టనున్న రోడ్డు విస్తరణ భూసేకరణ లో అల్వాల్ రైతు బజార్ భూములు కూడా ఉండడంతో, దాని ద్వారా జీవనం సాగిస్తున్న రైతులు, వ్యాపారులు స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను కలసి తమ గోడు వెళ్ళబోసుకోవడంతో వెంటనే ఎమ్మెల్యే మార్కెట్ అధికారులు,రైతులు, వ్యాపారులు,స్థానిక నాయకులతో కలిసి రైతు బజార్ పరిశీలించడం జరిగింది. వారి బాధలు విన్న ఎమ్మెల్యే రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి, అవసరమైతే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకువెళ్లి పరిష్కరిస్తానని, ఇక్కడ కోల్పోతున్న భూమికి బదులుగా కంటోన్మెంట్ బోర్డు నుంచి వేరే భూమిని కానీ, లేదా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందరికీ అనువైన చోట భూమిని తీసుకుని,అన్ని అనుమతులతో రైతు బజార్ ను ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతామని, రైతు బజార్లో వ్యాపారాలు చేసుకుంటున్న వారికి తాగునీటి సరఫరా మరుగుదొడ్లు, విశ్రాంత మందిరం తదితర వసతులను కూడా ఏర్పాటు చేసుకుని బోయిన్ పల్లి మార్కెట్ కు దీటుగా అల్వాల్ రైతు బజార్ ను తీర్చిదిద్దుతామని వారికి హామీ ఇచ్చారు. ఈ రైతు బజార్ పరిశీలనలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహన్,వేణు గోపాల్ రెడ్డి, అరవింద్,బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామన్,శ్రీను తదితరులు ఉన్నారు.

# శేరిలింగంపల్లి జోన్ లో బల్దియా కమిషనర్ పర్యటన



**శేరిలింగంపల్లి ఫిబ్రవరి 11 (మన వార్త ప్రతినిధి)** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో బల్దియా కమీషనర్ ఇలంబర్తి హెచ్ ఎం డి ఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ,ట్రాఫిక్ సి పి జోయల్ డేవిడ్, ప్రాజెక్ట్స్ సిఇ భాస్కర్ రెడ్డి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సహా ప్రాజెక్టు విభాగంతో పాటు ఇతర విభాగాల అధికారులతో కలిసి పర్యటించారు,ఈ సందర్భంగా జోన్ పరిధిలోని ఐఐటి జంక్షన్,గచ్చిబౌలి జంక్షన్ ,రాడిసన్ జంక్షన్ ల వద్ద చేపట్టనున్న కూడళ్ల అభివృద్ధి సుందరీ కరణ పనులను కమిషనర్ పరిశీలించారు .ఐఐటి జంక్షన్ వద్ద హెచ్ సి టి పథకంలో కొత్తగా నిర్మించబోయే ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కూడళ్ళ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కమిషనర్ కు వివరించారు,ఈ సందర్భంగా బల్దియా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ కూడళ్ళ సుందరీ కరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు,పెరుగుతున్న ట్రాఫిక్కు అనుగుణంగా కూడళ్లను అభివృద్ధిపరిచి వాహనాలు సులువుగా ముందుకు సాగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు,వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగని రీతిలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు .ఐఐటి జంక్షన్లో చేపట్టనున్న ఫ్లైఓవర్ ,అండర్ పాస్ నిర్మాణములకై ఆస్తుల సేకరణ ట్రాఫిక్ ఇతర అంశాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు,ఐటి పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్లో రహదారుల విస్తరణ,కూడళ్ల సుందరీకరణ మరింత సౌకర్యాన్ని కలిగించేలా చూడాలని అధికారులను కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు,ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# జీవ వైవిధ్య మనుగడకు డీడీఎస్ కృషి




**-డీడీఎస్ ముగింపు జాతరలో వక్తలు..**

**జహీరాబాద్, ఫిబ్రవరి 11 (మన వార్తా):** జీవ వైవిధ్య వారసత్వానికి దక్కన్ డెవలప్మెంట్ కృషి చేస్తుందని డీడీఎస్ ముగింపు జాతరలో పాల్గొన్న అతిథులు అన్నారు. డిడిఎస్ 25 వ పాత పంటల ముగింపు జాతర కార్యక్రమాన్ని మాచునూరు పచ్చసాలే ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథితులుగా డాక్టర్ సోమ మర్ల, రిటైడ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఎన్బిపిజిఆర్, హైద్రాబాద్, డాక్టర్ శరత్ బాబు ప్రెసిడెంట్ ప్లాంట్ ప్రొటక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఫార్మర్ హెడ్ ఆఫ్ ఎన్బిపిజిఆర్ హైద్రాబాద్, రాములు నాయక్ మాజి శాసన మండలి సభ్యులు ప్రస్తుత తెలంగాణ వ్యవసాయ రైతుల సంక్షేమ కమిషన్ సభ్యులు పాల్గొన్నారు. ప్రత్యేక అతిథులుగా టి నరేష్, ఎస్ఐ ఝురాసంగం, బి హరి వెంకట ప్రసాద్ వ్యవసాయ అధికారి, తెలంగాణ వ్యవసాయ రైతుల సంక్షేమ కమిషన్, బిక్షపతి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జహీరాబాద్, కృష్ణ తేజ, డిడియం, నాబార్డ్, సంగారెడ్డి, జి గంగాధర్, తెలంగాణ వ్యవసాయ రైతుల సంక్షేమ కమిషన్ సభ్యులు, యం భవాని రెడ్డి తెలంగాణ వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ కమిషన్ మెంబర్, ఐ మనోజ్ ఎల్ఎఎస్ అసిస్టెంట్ కలెక్టర్ సంగారెడ్డి పాల్గొన్నారు. పాత పంటల పై ఒక ప్రత్యేక పాటను డిడియస్ మహిళా సిబ్బంది సంఘం రైతులు పాడారు. మా వ్యవసాయం అన్నిటికి పరిష్కారం అనే అంశం పై సీనియర్ సంఘం కార్యకర్త పర్మన్గారి నర్సమ్మ మాట్లాడుతూ, కూలీ చేసుకునే మేము, మా భూములను బాగు చేసుకొని పాత పంటలతో కలిపి పంటలతో ఆర్థికంగా ఎదిగామన్నారు. విద్యార్థులకు నిర్వహించిన జీవవైవిధ్య పోటీ విజేతలకు బాహుమతులు అందించారు. అనంతరం సీనియర్ మహిళా రైతు దండు స్వరూపమ్మ మాట్లాడుతూ చిరు ధాన్యాలు పండించే రైతులకు ప్రభుత్వ సహకారం కావాలి అన్నారు.

## పాదయాత్రగా వచ్చి రాజన్నకు కుంభమేళా మరియు గోదావరి జిల్లాలతో అభిషేకం చేసిన మంచిర్యాల యువకుడు



**వేములవాడ తేదీ 11/02/2025 (మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో కొలువైన శ్రీ లక్ష్మీ గణపతి మరియు రాజరాజేశ్వర స్వామి లకు మహా కుంభమేళా జలాలు మరియు గోదావరి జలాలతో అభిషేకం చేయాలని సంకల్పంతో మంచిర్యాలకు చెందిన సంఘ సేవకుడు మరియు ఫ్రెండ్స్ అనిమల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ అయినటువంటి పద్మ సందేశ్ గుప్తా మంచిర్యాల నుండి వేములవాడకు పాదయాత్రగా వచ్చి ఈరోజు ఉదయం రాజన్న దేవాలయంలోని లక్ష్మీ గణపతి మరియు రాజేశ్వర స్వామి కి అట్టి పవిత్ర జలాలతో అభిషేకం చేశాడు తదనంతరం వేద పండితులు పద్మ సందేశ్ గుప్తాకు వేద ఆశీర్వచనం చేశారు ఇట్టి కార్యక్రమంలో తాటికొండ పవన్ మరియు కొమురవెల్లి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## పాదయాత్రగా వచ్చి రాజన్నకు కుంభమేళా మరియు గోదావరి జిల్లాలతో అభిషేకం చేసిన మంచిర్యాల యువకుడు



**వేములవాడ తేదీ 11/02/2025 (మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో కొలువైన శ్రీ లక్ష్మీ గణపతి మరియు రాజరాజేశ్వర స్వామి లకు మహా కుంభమేళా జలాలు మరియు గోదావరి జలాలతో అభిషేకం చేయాలని సంకల్పంతో మంచిర్యాలకు చెందిన సంఘ సేవకుడు మరియు ఫ్రెండ్స్ అనిమల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ అయినటువంటి పద్మ సందేశ్ గుప్తా మంచిర్యాల నుండి వేములవాడకు పాదయాత్రగా వచ్చి ఈరోజు ఉదయం రాజన్న దేవాలయంలోని లక్ష్మీ గణపతి మరియు రాజేశ్వర స్వామి కి అట్టి పవిత్ర జలాలతో అభిషేకం చేశాడు తదనంతరం వేద పండితులు పద్మ సందేశ్ గుప్తాకు వేద ఆశీర్వచనం చేశారు ఇట్టి కార్యక్రమంలో తాటికొండ పవన్ మరియు కొమురవెల్లి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# అర్చకస్వామి రంగరాజన్ పై జరిగిన దాడిని ఖండించిన..




**-విశ్వహిందూ పరిషత్...**

**-అర్చక స్వాములపై దాడులను ఖండించాలి..**

**(బూర్గంపాడు /మనవార్త, 11, ఫిబ్రవరి, 25 )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలో విశ్వహిందూ పరిషత్ మందిర అర్చక సహప్రముఖ్ ఓరుగంటి సురేష్ అర్చకుని పై దాడిని తీవ్రంగా ఆయన ఖండించారు. అభయాంజనేయస్వామి ఆలయం వద్ద విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓరుగంటి సురేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో హిందువులపై దాడులు అనేకం జరుగుతూఉన్నాయని,అర్చకస్వాములు పై దాడి చేయడం చాలా దురదృష్టకరంఅని అన్నారు. హిందూ వాదులపై దాడులు సమంజసం కాదని అన్నారు.చిలుకూరు బాలాజీ ఆలయం అర్చక స్వాములు రంగరాజన్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.ఇటీవల భద్రాచలంలో పిడిఎస్ సమావేశం నిర్వహించి అందులో రమేష్ పట్నాయక్అనే వ్యక్తి రాములవారు లేరని ఆరోపణలు చేశారు. అసలు రాముడే లేడని అన్నటువంటి రమేష్ పట్నాయక్ విమర్శలు సరికావని ఇటువంటి ఆరోపణను ఖండిస్తున్నట్లు రాబోయే రోజుల్లో విశ్వ హిందు పరిషత్ చూస్తూ ఊరుకొదని, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# పంచాయతీ పోరు పరీక్షల తర్వాతే...




**-బ్యాలెట్ బాక్సుల సేకరణ బూత్‌ల గుర్తింపు పూర్తి...**

**-కొనసాగుతున్న ఎన్నికల సిబ్బంది నియామకం శిక్షణలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఇంటర్మీడియెట్ బోర్డు పరీక్షలు మరో 25 రోజుల్లో మొదలు కానున్న నేపథ్యంలో రాష్ట్రంలో పంచాయతీ రాజ్ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్న అంశంపై రాజకీయ వర్గాల్లో సర్వత్రా చర్చ కొనసాగుతోంది. మార్చి 5న మొదలయ్యే ఇంటర్మీడియెట్ పరీక్షలకు ముందు పెడతారా.మార్చి 21న మొదలై ఏప్రిల్ 4 వరకు సాగే పదో తరగతి పరీక్షలు పూర్తయ్యాక చేపడతారా.అనేది తేలాల్సి ఉంది. రిజర్వేషన్ల ఖరారు కోసం ఉద్దేశించిన ప్రత్యేక కమిషన్ సోమవారమే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా పంచాయతీరాజ్ సంస్థలైన గ్రామ పంచాయతీ , మండల పరిషత్ , జిల్లా పరిషత్ ఎన్నికలకు సంబంధించి స్థానిక పరిస్థితులు , జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను నిర్ణయించాల్సి ఉంటుంది. ఈ కసరత్తు పూర్తి చేయడానికే పంచాయతీరాజ్ శాఖకు కనీసం పది రోజుల సమయం పడుతుందని అంచనా. అన్నీ సిద్ధం చేసుకొనే సరికి ఇంటర్ పరీక్షలు వస్తాయి. వెనువెంటనే పదో తరగతి పరీక్షలు. ఇప్పటికే ఎన్నికల విధులకు జూనియర్ లెక్చరర్లను నిర్వహణకు అందుబాటులో ఉన్న కాలాన్ని బట్టి కొన్ని మార్పులు చోటు చేసుకొనే అవకాశం ఉంది. అంటే , పరీక్షలకు ముందు స్వల్ప వ్యవధిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలంటే దాన్ని రెండు విడతలకు కుదించే అవకాశం ఉంది. లేదా రెండు విడతల్లో నిర్వహించే ఎంపీటీసీ , జెడ్పీటీసీల ఎన్నికలను ఇంటర్ పరీక్షలకు ముందే నిర్వహించి పంచాయతీ ఎన్నికలను పరీక్షల సీజన్ ముగిసేదాకా వాయిదా వేసే అవకాశం ఉంది. పంచాయతీ ఎన్నికలను ఏప్రిల్లో , ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలను మరి కొన్ని నెలల తర్వాత నిర్వహించే అవకాశం ఎక్కువగా ఉందని అంటున్నారు.పంచాయతీ ఎన్నికలకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉంది. వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు , సిబ్బంది వివరాల సేకరణ , ఎన్నికల రిటర్నింగ్ , సహాయ రిటర్నింగ్ అధికారుల నియామకం , పోలింగ్ స్టేషన్ల పరిధిలో పోలింగ్ అధికారి , సహాయ పోలింగ్ అధికారి నియామకం పూర్తయింది. రెండు రోజుల్లో శిక్షణ పూర్తవుతుంది. బ్యాలెట్ బాక్సులతో మూడు దశల్లో నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ప్రణాళికలు రూపొందించుకుంది. పక్క రాష్ట్రాల నుంచి కూడా బ్యాలెట్ బ్యాక్సులు తెప్పించారు. పంచాయతీ ఎన్నికలతో సంబంధం లేకుండా ఎంపీటీసీ ఎన్నికలు రెండు విడుతల్లో , జెడ్పీటీసీ ఎన్నికలు ఒకే విడతలో విడివిడిగా చేపట్టే అవకాశం ఉందని సమాచారం. పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్లు , ఉపసంహరణ , గుర్తుల కేటాయింపు ఒక అధికారి పర్యవేక్షణలో జరిగితే , పోలింగ్ మరో అధికారి పర్యవేక్షణలో జరుగుతుంది. వీరిద్దరే కాకుండా పోలింగ్ సిబ్బంది కూడా ఉంటారు. ప్రతీ 200 మంది ఓటర్లకు ఒక ప్రిసైడింగ్ అధికారి , ఇద్దరు పోలింగ్ సిబ్బంది ఉంటారు. ఓటర్ల సంఖ్య 650 దాటితే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తారు. ఈ కసరత్తు ఇప్పటికే పూర్తయింది.

# పాత గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి తిరు కళ్యాణ మహోత్సవం



**-పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్ జిల్లా కలెక్టర్..**

**-పాల్గొన్న ఆలయ ఈవో భాస్కరరావు ధర్మకర్త నర్సింహామూర్తి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట దేవస్థానానికి అనుబంధ అలయమైన పాతగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి క్షేత్రంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమ వారం రోజు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మండపంలో తిరు కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా హాజరై కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణ దేవత మూర్తులకు బీర్ల అయిలయ్య - అనిత దంపతులు , జిల్లా కలెక్టర్ హనుమంతరావు , ఆలయ ఈవో భాస్కరరావు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీనరసింహుడి తిరు కళ్యాణంలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలి



**-ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ సంక్షేమ ఫలాలు అందిస్తుంది..**
**-బొమ్మలరామారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య ముఖాముఖి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బొమ్మలరామారం మండలంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి గ్రామాల్లో ఎలాంటి మార్పు జరిగిందో నేరుగా గ్రామంలో కార్యకర్తలు నాయకులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నాయకులు , కార్యకర్తలు అందరూ కలసికట్టుగా ఉండాలని సమన్వయ లోపం లేకుండా ఉండాలని వారికి దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామాల్లో ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి బొమ్మలరామారం మండలంలో ఎక్కువ నిధులు కేటాయిచడం జరిగిందని గుర్తు చేశారు. బొమ్మలరామారం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. మరికొద్దిరోజులల్లో బొమ్మలరామారం మండలానికి గోదావరి జలాలను అందజేస్తామన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను విడతాల వారిగా లబ్ధిదారులకు అందజేస్తోందని , రైతు భరోసా , రైతు భీమా , ఆత్మీయ భరోసా , రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇళు ,, గృహజ్యోతి , రైతు రుణమాఫీ , ఉచిత విద్యుత్ , 500 లకు వంట గ్యాస్ , మహిళలకు ఉచిత బస్ సౌకర్యంతో పాటు ఇతర పథకాలు ప్రజలకు ఇస్తున్నామని కావున గ్రామాల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి అత్యధిక స్థానాలు గెలిపించుకోవాళ్ళన్నారు. ముఖ్యంగా కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మహిళ శవం లభ్యం



**జహీరాబాద్, ఫిబ్రవరి 11 (మన వార్తా):** కుళ్లిపోయిన ఓ మహిళ మృతదేహాన్ని గుర్తించినట్లు గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జక్కుల హనుమంతు ఓ ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గం ఎల్గోయి హద్నూర్ గ్రామ శివారులో గల జలా వాగులో సుమారు 45, 50 మధ్య వయసు గల గుర్తు తెలియని మహిళ శవం, పూర్తి ఎముకలు తేలి ఉందన్నారు. వర్ష కాలంలో వాగులో కొట్టుకొని వచ్చినట్లుగా ఉందనీ, మృతిరాలు శవంపై ధరించిన నల్లని శెటర్, పసుపు పచ్చరంగు పట్టుచీర కలిగి, ఆకుల డిజైన్ బార్డర్ కలిగి ఉందన్నారు. వెంట్రుకలు తెలుపు నలుపు మిక్స్ ఉన్నాయని, చనిపోయి సుమారు 4 నెలలు అయి ఉంటుందన్నారు. హద్నూర్ పోలీస్ స్టేషన్ లో నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి




**ములుగు ఫిబ్రవరి 11 మనవార్త**
ఎంపిటిసి, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎన్. సూచించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 87-ఎంపిటిసి, 10- జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే ఎంపిటిసి, జెడ్పీటీసీ స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు.దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు.బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని,అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి,అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు.ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎం పి డి ఓ లు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు పనీ పాట లేక పనికిరాని రాద్ధాంతం చేస్తుంది



**-కొంచెం వదిలేస్తే కాంగ్రెస్ లో చేరేవాడు ఫైళ్ల శేఖర్ రెడ్డి...**
**-ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థిని పెట్టలేక పోటీకి జంకుతున్న బిఆర్ఎస్...**
**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మంగళవారం రోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ పుణె , దుబాయ్ నుండి సోషల్ మీడియా పెట్టుకొని పనికిరాని రాద్ధాంతం చేస్తుంది.కొంచెం వదిలేస్తే కాంగ్రెస్ లో చేరేవాడు భువనగిరి మాజీ శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి.ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థిని కూడా పెట్టలేనక , పోటీకి కూడా జంకుతున్న బిఆర్ఎస్ పార్టీ. ప్రతి పక్షంలో ప్రజల పక్షాన ఉండలేని వాడు పనికి రాని మాటలు మాట్లాడుతున్నాడు. భువనగిరి నియోజకవర్గం అన్ని విధాలుగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేయగలిగినాం. మీ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదు..ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తునాం. గ్రామ సభల్లో అనవసర గలాటా సృష్టించింది బిఆర్ఎస్. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేస్తున్నాం , అప్పుల రాష్ట్రంగా మిగిల్చిన రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయాలతో ముందుకు వెళ్తునారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరూ ముఖ్య మంత్రిని నేరుగా కలిసే అవకాశం ఉంది. ఒకప్పుడు మంత్రిని కూడా కలిసే పరిస్థితి లేదు. నియోజక వర్గంలో సాగు తాగు నీరు ఇవ్వడం కోసం ముందుకు వెళ్తున్నాం. మూసి ప్రక్షాళన కోసం స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంగానికి వచ్చారు.మిషన్ భగీరథ ద్వారా ప్రతి మనిషికి 100 లీటర్ల మంచి నీరు రావాలి..అది గత ప్రభుత్వంలో అతి గతి లేదు. మంచి నీరు ఇచ్చే సోయి గత మాజీ శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డికి , గొంగిడి సునీత కి లేదు. ఎస్సి వర్గీకరణ చేసిన దమ్మున నాయకుడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.బీసీ కుల గణన చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే. గతంలో బిఆర్ఎస్ సమగ్ర కుటుంబ సర్వే బయట పెట్టలేదు , కెసిఆర్ కుటుంబం కోసమే ఫామ్ హౌస్ కోసం సర్వే చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ , మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యకర్తలకు ఆర్మన్ స్వచంద సంస్థ వారిచే ఒక రోజు శిక్షణ




**-అనర్థాలను గుర్తించి రిఫర్ చేయాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీ.ఎంహెచ్.ఓ) డాక్టర్ మనోహర్ అధ్యక్షతన మంగళవారం రోజు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని మహిళా ఆరోగ్య కార్యకర్తలకు సమీకృత అధిక ప్రమాదకర సమస్యలను గుర్తించుట , నిర్వహణ , శిక్షణ కార్యక్రమమును ఆర్మన్ స్వచంద సంస్థ వారిచే ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. మనోహర్ మాట్లాడుతూ కమ్యూనిటీ నీడ్ అసెస్మెంట్ మరియు ఆరోగ్య సేవల వితరణ కమ్యూనిటీ హెల్త్ కేర్ అంతరాలను గుర్తించడం మరియు పరిష్కరించడం అధిక ప్రమాద గర్భ అంతరాలను గుర్తించి నప్పటికీ చివరి వరకు సమగ్ర మార్గదర్శకాలు లేకపోవుట , నిర్వహణ చికిత్స కోసం ఉన్నత కేంద్రాలకు మహిళలను ఎప్పుడు ఎక్కడికి పంపడం ఆరోగ్య కార్యకర్తలకు తెలియకపోవడం..అందువల్ల చాలా మంది మహిళలు నవజాతి శిశువులకు శాపంగా మారుతుందని ఆలస్యంగా గుర్తించి రిఫరల్ చేయుట ద్వారా వచ్చే అనర్థాలను నివారించడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలియజేశారు. డా. యశోద , మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారిని మాట్లాడుతూ ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం జిల్లాలో గర్భిణీ స్త్రీలకి మెరుగైన సేవలు , సురక్షిత ప్రశావాలు మరియు మాతృ మరణాలు లేకుండా చేయడం , హై రిస్క్ గర్భధారణ , గుండె సంబంధిత వ్యాధులు , శ్వాస సమస్యలు , క్షయ వ్యాధి , పిల్లల పుట్టుక , సంబంధిత సమస్యలు , జ్వరం వంటి అంశాలపై తెలియచేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఆర్మన్ స్వచంద సంస్థ హైదరాబాద్ సిబ్బంది డాక్టర్. రోహిణి స్త్రీ వైద్య నిపుణులు , డాక్టర్. శివకుమార్ శిక్షణకు సంబందించిన కోర్సు మెటీరియల్ ని సరఫరా చేసి..గ్రామ స్థాయిలో వారి యొక్క విధుల గురించి శిక్షణ ద్వారా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్. శిల్పిన్ , ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. సాయి శోభ , డిప్యూటీ డెమో వి. అంజయ్య , హెల్త్ ఎడ్యుకేటర్లు మరియు జిల్లాలోని మహిళా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగిందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మనోహర్ తెలిపారు.


# 2024-25 యాసంగి రబీకి సంబంధించి ధాన్యం సేకరణ సన్నాహక సమావేశం



**-రానున్న యాసంగి పంట కాలంలో అధిక దిగుబడి రానున్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి...**
**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాసంగి (రబీ) 2024-25 కు సంబంధించి ధాన్యం సేకరణ గురించిన సన్నాహక సమావేశం మంగళవారం రోజు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి లింగ బసవ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధ్యక్షతన జరిగినటు వంటి ఈ సమావేశానికి , జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఖరీఫ్ పంట కాలంలో ధాన్యం సేకరణ సజావుగా జరిగిందని , అదేవిధంగా రానున్న యాసంగి పంట కాలంలో అధిక దిగుబడి రానున్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఇప్పటినుంచి ధాన్యం సేకరణకు సంబంధించిన సన్నాహాలు చేయాలని సూచించారు. గత సీజన్ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు తల ఎత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఏజెన్సీ అధికారులు మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని , గ్రామ స్థాయిలో క్రమ పద్ధతిన దశలవారీగా కోతలు జరిగేటందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. దాని కొరకు హార్వెస్టర్ యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేయమని సూచించారు.జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ రానున్న రబీ సీజన్లో గత సీజన్ కంటే రెట్టింపు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్నందున దానికి తగ్గట్టుగా ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో , మిల్ పాయింట్లలో సరిపడు హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలకు ఒక్కొక్కరికి 30 చొప్పున టార్పాలిన్లు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. జిల్లాలో సుమారు 395 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి వచ్చిన ధాన్యాన్ని క్రమ పద్ధతిలో తగు నాణ్యత పరిమాణాలతో తీసుకోవాలని , అదేవిధంగా కేంద్రం నిర్వహణలో ప్రముఖమైన బుక్ కీపింగ్ ట్యాబ్ ఎంట్రీ విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. ధాన్యం చెల్లింపుల విషయంలో వెనువెంటనే ఓపిఎంఎస్ లో టాబ్ ఎంట్రీ చేసి రైతులకు 48 గంటల్లో వారి ఖాతాలకు డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచుల నిర్వహణ ముఖ్యమైనందువలన ఆ ప్రక్రియను సరిగా నిర్వహించాలని కోరారు. మిల్లర్ల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండడానికి గాను నాణ్యమైన తూర్పార పట్టిన ధాన్యాన్ని తగినంత తేమశాతంతో కొనుగోలు చేసి పంపాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హరికృష్ణ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా సహకార అధికారి శ్రీధర్ , జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ , జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి సాయి కృష్ణ , జిల్లా కోపరేటివ్ అధికారి రవీందర్ , సహాయ పౌర సరఫరాల అధికారిని రోజా , జిల్లాలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు , ఇతర అధికారులు హాజరయ్యారని జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ తెలిపారు.

# మధ్యప్రదేశ్ రోడ్డు ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసిన ఈటల రాజేందర్..



**మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి11 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మహాకుంభమేళా నుంచి తిరిగొస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం నాచారం కి చెందిన ఏడుగురు మృతి.ఎన్ హెచ్ - 30 పై మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ జిల్లా సిహోరా వద్ద ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టిన ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరికొందరికి గాయాలైనట్లుతెలుస్తోంది.చనిపోయిన వారు నవీన్,బాలకృష్ణ,సంతోష్,శశికాంత్,రవి,ఆనంద్,మల్లారెడ్డి.వీళ్ళు అందరూ బంధువులు. వీరి మృతి పట్ల తీవ్రదిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.బజల్ పూర్ జిల్లా కలెక్టర్,స్థానిక ఎంపీలతో ఫోన్లో మాట్లాడారు. పోస్టుమార్టం త్వరగా పూర్తి చేయాలనికోరారు.గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

## అర్చకులు రంగరాజన్ ను పరామర్శించిన గజ్వేల్ బ్రాహ్మణ సంఘం



**గజ్వేల్ ఫిబ్రవరి 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)** చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకులు రంగరాజన్ పై ఇటీవల జరిగిన దాడిని తెలుసుకుని మంగళవారం చిలుకూరులో గజ్వేల్ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పరామర్శించారు, అనంతరం బ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునావృత్తం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దేశపతి శంకరశర్మ, కార్యదర్శి రవీందర్ రావు, కోశాధికారి విటాల కృష్ణమూర్తి శర్మ,చాడ నంద బాల శర్మ, యువ వాహిని అధ్యక్షులు సాయి కృష్ణ శర్మ ,కార్యదర్శి నందగిరి శ్యాం ప్రసాద్ శర్మ, కోశాధికారి రఘు మురళీమోహన్ శర్మ విశ్వేశ్వరరావు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీం.సాయి భరోసా కార్యక్రమం ద్వారా 20,వేల సహాయం..



**మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 11 జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ సర్కిల్ లోని 133 డివిజన్ మచ్చ బొల్లారం కౌకూర్ ప్రాంతానికి చెందిన. బిజెపి కార్యకర్త జస్వంత్ (మేనేజర్ చౌదరి) కుమార్తె ఎం.భారతి చౌదరి కి అల్వాల్ లోని వందన జూనియర్ కాలేజ్ ఒక సంవత్సరం కోర్స్ కోసం 20,000 ఆర్థిక సహాయం అందజేసిన టీమ్.సాయి.టీమ్.సాయిమాట్లాడుతూ.ఆర్థికంగా లేని చదువుకునే విద్యార్థుల కొరకు మా వంతు టీం.సాయి భరోసా కార్యక్రమం ద్వారా మా కార్యకర్తల పిల్లలు లకు విద్య పొందేలా మేము అందుబాటులో ఉంటాము.భవిష్యత్తును శక్తివంతం చేయడంలో ప్రతి అడుగు కీలకమని టీం.సాయి అన్నారు.

## కార్గో హోం డెలివరీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి..




**-హోం డెలివరీ సేవలు ఉండగా పెట్రోల్ ఖర్చులు ఎందుకు దండగా...**

**-లాజిస్టిక్స్ మేనేజర్ రామారావు...**

**హుజురాబాద్,ఫిబ్రవరి 11( మన వార్త ప్రతినిధి):** కార్గో హోం డెలివరీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ లాజిస్టిక్స్ మేనేజర్ రామారావు కోరారు.హుజురాబాద్ లాజిస్టిక్స్ (కార్గో )కేంద్రాన్ని కరీంనగర్ లాజిస్టిక్స్ మేనేజర్ రామారావు రాజు రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ తో కలిసి మంగళవారం తనిఖీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంట నగరాలలో అందిస్తున్న హోమ్ డెలివరీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అతి తక్కువ ధరలలో త్వరిత్తగతినా చేరవేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్ర మౌళి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పవిత్రమైన మహా కుంభామేళా జలాలతో రాజన్నకు అభిషేకం చేసిన భక్తుడు



**వేములవాడ ఫిబ్రవరి 11 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో జరుగుతున్న మహకుంభమేళ లో తీసుకువచ్చిన జలాలతో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ఓ భక్తుడు అభిషేకం చేశాడు. మంచిర్యాలకు చెందిన పద్మ సందేశ్ గుప్తా అనే భక్తుడు కుంభమేళా త్రివేణి సంగమం నీటిని అలాగే మంచిర్యాల లోని గోదావరి నీటిని సేకరించి మంచిర్యాల నుండి వేములవాడకు పాదయాత్ర చేపట్టాడు. సుమారు 120 కిలోమీటర్లు నడిచి మంగళవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని స్వామివారికి అభిషేకం చేసినట్లు తెలిపాడు. లోక కళ్యాణార్థం ఈ క్రతవును నిర్వహించామని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. మహా కుంభమేళా నీటితో శివలింగం మరింత శక్తివంతంగా మారుతుందని వారు తెలిపారు. వారి వెంట తాటికొండ పవన్, సంతోష్ లు ఉన్నారు.

## విధులు మరిచిన అల్వాల్ టౌన్ ప్లానింగ్ అధికారులు



**-లక్ష్మీ నగర్ లో జోరుగా అక్రమ నిర్మాణం..**

**మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 11 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ లో నిబంధనలు తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్న. అల్వాల్ సర్కిల్ టౌన్ ప్లాన్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ లోని 134 డివిజన్ లక్ష్మీ నగర్ సర్వే నంబర్ 280/281లో ఒక బిల్డర్ ఇలాంటి అనుమతులు లేకుండా పాత భవనం పైన అదునపు అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారు.133 డివిజన్ మచ్చ బొల్లారం రైల్వే ఎంప్లాయిన్ కాలనీలో ఇలాంటి పర్మిషన్ తీసుకోకుండానే అక్రమ షెడ్ నిర్మాణం చేస్తున్నారు.ప్రభుత్వ ఆదాయానికి గండికోడుతూ బహుళ అంతస్తుల నిర్మాణం చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. నిబంధనలు పాటించకుండా నిర్మిస్తున్న భవనాలను అల్వాల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం విధులు నిర్వహిస్తున్నారా లేక అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారా స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లక్ష్మీ నగర్ కాలనీలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షునిగా లాయక్ పాషా



**-లాయక్ పాషాను ఘనంగా సన్మానించిన జిల్లా జర్నలిస్టులు....**

**వేములవాడ ఫిబ్రవరి 11 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యూ జే హెచ్ 143 రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా లాయక్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ లో ప్రకటించారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని మహాదేవ్ కళ్యాణ మండపంలో జరిగిన మహాసభలో లాయక్ పాషాను జిల్లా జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండున్నర దశాబ్దాలుగా వివిధ హోదాల్లో జర్నలిస్టుగా కొనసాగుతూ, జర్నలిస్టు సంఘాలలో జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహించి జర్నలిస్టుల హక్కులు, సమస్యలు, సంక్షేమం , అభివృద్ధి పై కృషిచేసి జర్నలిస్టు సమాజం మన్ననాలను పొందిన లాయక్ పాషా జిల్లా అధ్యక్షుడిగా గెలుపొందడం పట్ల సహచర జర్నలిస్టులు శ్రేయోభిలాషులు వివిధ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న జిల్లా జర్నలిస్టులకు, సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, యూనియన్ ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంఘం బలోపేతం కోసం, సభ్యుల సంక్షేమం కోసం ఆహర్నిశలు కృషి చేస్తానని జర్నలిస్టు సమాజానికి ఆయన భరోసా కల్పించారు. మహాసభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## భారత రాజ్యాంగాన్ని ప్రతి గడపకు చేర్చాడమే బహుజన సేన ఆర్గనైజేషన్ ఎజెండా రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు చదవాలి



**వేములవాడ ఫిబ్రవరి 11 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి గడపకు రాజ్యాంగం అందించాలనే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రతి ఇంటికి చేర్చాలనే లక్ష్యంగా వారి ఆర్గనైజేషన్ పనిచేస్తుందని, భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను ప్రజలు తెలుసుకోవడం కోసం మరియు రాజ్యాంగం కల్పించిన హక్కులు వినియోగించుకొని బాధ్యతలు నిర్వర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారి ఆవేదనను వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ కమిటీ మరియు డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు అహర్నిశలు శ్రమించి దేశ ప్రజలకు రక్షణ కవచంగా భారత రాజ్యాంగాన్ని అందించారనే విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తూ నేటి విద్యార్థులే రేపటి దేశ రక్షకులని, దేశ అభివృద్ధిలో యువకుల పాత్ర కీలకమైందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, విద్యార్థులు రాజ్యాంగం పై అవగాహన పెంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శేఖర్, అధ్యాపకులు అశోక్, అంజయ్య, శ్రీనివాసరావు, ప్రధాన ఉపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ, గుడిసె మనోజ్ కుమార్, కిషోర్ మూలే, లక్కే సాగర్, జింక శ్రీనివాస్, గుడిసె అరుణ్, జింక శ్రీకాంత్, ముద్రకోల గణేష్, బండి రంజిత్, బండి శ్రీకాంత్, నేదూరి రాజు, అలువాల రాము, నేదూరి శ్రీకాంత్, షోయబ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్ అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు




**నాగర్ కర్నూలు జిల్లా ఫిబ్రవరి 11 మన వార్త ప్రతినిధి**

సీ.ఎం. రేవంత్ రెడ్డి అక్రమ మైనింగ్ రివ్యూ మీటింగ్ యొక్క ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్.అనుమతులు లేకుండా ఎలాంటి అక్రమ మైనింగ్ మరియు అక్రమ ఇసుక దందా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు.అక్రమ ఇసుక రవాణా పై మరియు అక్రమ మైనింగ్ పై డీఎస్పీ సత్యనారాయణ తోటి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ విభాగం.అక్రమ రవాణా కు ఉపయోగించిన వాహనాలను అక్రమ మైనింగ్ ఆక్ట్ కింద కేసులు చేసి సీజ్ చేసి వేలం వేస్తాము.జిల్లాలో ఉన్న టాస్క్ ఫోర్స్ విభాగం మైనింగ్ డిపార్ట్మెంట్ మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ తోటి కోఆర్డినేట్ చేసి పోలీస్ డిపార్ట్మెంట్ పనిచేస్తుంది.అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా మరియు అక్రమ మైనింగ్ చేస్తే వారిపై గవర్నమెంట్ ప్రాపర్టీ ధ్వంసం కింద గవర్నమెంట్ ప్రాపర్టీ దొంగతనం కింద మరియు మైనింగ్ ఆక్ట్ కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తాం.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి యొక్క ఇసుక అక్రమాలపై ఉక్కుపాదం మోపాలి అనే రివ్యూ మీటింగ్ లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ విభాగాన్ని డీఎస్పీ సత్యనారాయణ స్థాయి అధికారి సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగింది , ఇందులో ఒక సిసిఐ.సీఐ శంకర్.ఇద్దరు ఎస్సైలు అభిషేక్ రెడ్డి , పర్వతాలు తో పాటు అందరూ కలిసి పదిమంది పోలీస్ సిబ్బందిఉంటారు.నాగర్ కర్నూల్ జిల్లాలో ఎక్కడైనా అక్రమ మైనింగ్ ఇసుక రవాణా జరిగితే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వాళ్ల మీద అక్రమ మైనింగ్ ఆక్ట్ కింద మరియు గవర్నమెంట్ ప్రాపర్టీ తెప్ట.గవర్నమెంట్ ప్రాపర్టీ ధ్వంసం కింద కేసులు నమోదు చేసి వారి యొక్క జెసిబి లను మరియు ట్రాక్టర్లను సీజ్ చేసి వేలం పాట వేసి వాళ్ల మీద కేసులు వేసి జైలుకు పంపిస్తామని తెలిపారు , జిల్లాలో ఉన్న ఇతర విభాగాల తోటి కోఆర్డినేట్ చేసుకొని ఇసుక అక్రమ రవాణా మరియు మైనింగ్ దానిమీద ప్రత్యేక పర్యవేక్షణ చేస్తామని జిల్లా ఎస్పీ గారు కూడా ప్రత్యక్షంగా కొన్ని మండలాలు పర్యవేక్షిస్తారని చెప్పారు ముఖ్యంగావంగూరు ,ఉప్పునుంతల,తెలకపల్లి ,తాడూరు , కల్వకుర్తి , వెల్దండ , అచ్చంపేట ,నాగర్ కర్నూల్ మండలాలలో ఉన్న పోలీస్ అధికారులు ఇతర విభాగాల తోటి కోఆర్డినేట్ చేసి ఇసుక అక్రమ మరియు అక్రమ మైనింగ్ జరగకుండా చూడాలని అనుమతులు లేకుండా ఎలాంటి ఇసుక అక్రమ రవాణా జరిగితే ఉపేక్షించేది లేదని జిల్లా ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.

## విద్యుత్ ప్రమాదానికి గురైన వానరానికి వైద్య సేవలు అందించిన రాజన్న ఆలయ వెటర్నరీ ఉద్యోగ సిబ్బంది



**వేములవాడ ఫిబ్రవరి 11 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణం లోని భీమేశ్వరాలయం వీధిలో గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మీద పడి కరెంట్ షాక్ కు గురైన వానరానికి అటు వైపుగా వెళ్తున్న ఆలయ ఉద్యోగులు, ప్రజలు గమనించి విద్యుత్ శాఖ వారికి ఫోన్ చేసి విద్యుత్ ప్రమాదం నుండి కాపాడారు. కోతికి తీవ్రమైన విద్యుత్ షాక్ కు గురవ్వగా అక్కడే ఉన్న ఆలయ సిబ్బంది వెంటనే స్పందించి ఆలయ గోశాల అసిస్టెంట్ వెటర్నరీ సిబ్బంది తరుణ్, మణి సాయి లకు ఫోన్ చేసి, వానరానికి సత్వర వైద్యం అందించి కాపాడటం జరిగింది.మూగ జీవి ప్రాణం కాపాడటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ రంగరాజన్ పై దాడి హేయమైన దాడి..



**జమ్మికుంట, ఫిబ్రవరి 11( మన వార్త ప్రతినిధి):**

అర్చకులు రంగరాజన్ పై దాడి అన్యాయం, అనాగరికం. ఈ దాడిని మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని మానవ హక్కుల వేదిక అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు,ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు శ్రీ రంగరాజన్ పై కొందరు వ్యక్తులు దాడి చేశారు. తమని తాము శ్రీరాముని వంశానికి చెందినవారమని చెప్పుకున్న వారు, రామరాజ్య స్థాపన కోసం మాకు ఆర్థికంగా సహాయం చేయాలని, మేము ఏర్పాటు చేసుకున్న శ్రీరామ సైన్యంలోకి ఇక్ష్వాకు వంశస్తులను ఎంపిక చేసి రిక్రూట్ చేయించాలని రంగరాజన్ ని డిమాండ్ చేసి, దానికి ఆయన నిరాకరించినందుకు ఆయనపై భౌతిక దాడి చేశారని,ఈ దాడిని హిందుత్వ సంస్థలు, హిందుత్వ పార్టీ, వారి కోణంలో మాత్రమే ఆలోచించి స్పందించవచ్చు.కానీ చట్టము,రాజ్యాంగము, ప్రజాస్వామ్యం వంటి ఏ దృష్టితో చూసినా ఇది చాలా తీవ్రవాద స్వభావం కలిగిన, హేయమైన దాడి అని తెలిపారు. తను రాజ్యాంగానికి లోబడి ఆలయాన్ని నిర్వహించుకుంటున్న పూజారి మీద ఇలా దాడి చేయటం అన్యాయం, అనాగరికం. ఈ దాడిని మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తు%శీ%దని చెప్పారు. బహిరంగంగా ఒక ప్రత్యేక యూనిఫాంలో వచ్చిన ప్రైవేటు సైన్యం నగరంలో తిరుగుతూ కొన్ని గంటలపాటు రద్దీగా ఉండే ఒక ఆలయ పూజారి స్వంత ఇంట్లోనే ఆయనను బంధించి,అయినా పోలీసులు గానీ, ప్రభుత్వం గానీ అతనిపై ఈ విషయంలో చిన్న చర్య కూడా తీసుకోలేదన్నారు.రంగరాజన్ పై జరిగిన దాడికి పాల్పడ్డ వ్యక్తులకు శిక్షలు పడేటట్లు చేయడమే కాదు, అందుకు వారిని ప్రేరేపిస్తున్న సామాజిక వాతావరణాన్ని కూడా ప్రభుత్వాలు నియంత్రించాలని డిమాండ్ చేశారు.కనీసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలోనైనా ప్రభుత్వాలు రాజ్యాంగేతర పరిభాష మాట్లాడి, మత సామరస్య వాతావరణాన్ని దెబ్బతీసే, అది హిందూ మతం పేరు మీద చేసినా, మరే మతం పేరు మీద చేసినా, వారికోసం ప్రత్యేక చట్టాలు చేసి, వారిని కట్టడి చేయాలన్నారు.

## రానున్న మహాశివరాత్రి జాతరలో పారిశుధ్యం లోపించవద్దు



**-వేములవాడ పట్టణంలోని డ్రైనేజీ లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్...**

**వేములవాడ ఫిబ్రవరి 11 (మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )**


వేములవాడ రాజన్న ఆలయ అధికారులతో కలిసి పరిసర ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజీలను మున్సిపల్ కమిషనర్ జీ.అన్వేష్ పరిశీలించారు. రానున్న మహాశివరాత్రి జాతర నేపథ్యంలో వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజీలను పరిసర ప్రాంతాలను వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆలయ డిఈ మైపాల్ రెడ్డి ఏఈ రామకృష్ణ, ఏఈఓ అశోక్ లతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. వారి వెంట సానిటేషన్ పర్యవేక్షకులు వారి నరసయ్య ,ఎంక్వైరీ ఆఫీస్ పరివేక్షకులు శ్రీకాంతచారి, మరియు ఆలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## వీణవంక లో విద్యుత్ వినియోగదారుల సదస్సు..

**వీణవంక,ఫిబ్రవరి 11( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట సబ్ డివిజన్లోని వీణవంక సెక్షన్ కార్యాలయం ఆవరణంలో ఫిబ్రవరి 12 తేది బుధవారం రోజున విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరిచినట్టు టి జి ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్ల మార్చుట, ఓల్టేజ్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల,లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్నా హెచ్ మొత్తంలో గల బిల్లులు, కేటగిరీ మార్పు ,సర్వీసు రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారుల వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం గం1.00 వరకు స్వీకరించబడునని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎన్ వి వేణుగోపాల చారి కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ వి వేణుగోపాల చారి, చైర్పర్సన్, కే రమేష్ (మెంబర్ -టెక్నికల్), ఆర్ చరణ్ దాస్ (మెంబర్- ఫైనాన్స్), ఎం రమారావు (ఇండిపెండెంట్ మెంబర్) తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శివాలయ విగ్రహ ప్రతిష్ట పూజలు.పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 11 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ,జగన్నాధపురం పెద్దమ్మతల్లి గుడి వద్ద నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు బాదర్ల.జోషి, చింతా.నాగరాజు, బానోత్ బాలాజీ, గంధం నర్సింహారావు, కుమార్, కృష్ణారెడ్డి, రమేష్,రాజశేఖర్, సూర్యనారాయణ, నరేష్,దయాకర్ రెడ్డి,సాయి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ అకస్మికంగా తనిఖీ...



**గంభీరావుపేట ఫిబ్రవరి 11 మన వార్త ప్రతినిధి**

రెసిడెన్షియల్ విద్యాలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి.విద్యార్థులను ఆరా తీసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నర్మాల తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ రెసిడెన్షియల్ విద్యాలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి? మెనూ పాటిస్తున్నారా?" అని విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆరా తీశారు. గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు పరిశీలించారు. అనంతరం కిచెన్, స్టోర్ రూమ్ లో ఆయా ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పదోతరగతి, ఇంటర్ విద్యార్థినులు రివిజన్ చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ఇంకా ఏ ఏ సౌకర్యాలు కావాలో అడిగి తెలుసుకున్నారు. పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో నిత్యం చదవాలని పిలుపు నిచ్చారు. ప్రతి సబ్జెక్టులో వచ్చే సందేహాలు ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సృజన,ఉపాధ్యాయినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి రాజన్న సిరిసిల్ల చే జారీ చేయనైనది.

## ఆటో బోల్తా. 11 మందికి గాయాలు....



**వేములవాడ ఫిబ్రవరి 11 (మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి వద్ద ప్రయాణికులతో వెళుతున్న ఆటో బోల్తా పడగా, గాయపడిన వారిని ఏరియా ఆసుపత్రి వేములవాడ తరలించారు. అందులో ఒకరికి తలకి తీవ్ర గాయం అవడం వల్ల కరీంనగర్ కి తరలించారు.మరొకరిని సిరిసిల్ల కి తరలించారు.మిగిలిన 9 మందిలో ఇద్దరికీ ఎముకలు విరగగా వారిని ఆసుపత్రిలో ఉంచి వైద్యం చేస్తున్నారు.మిగిలిన ఏడుగురు చిన్న గాయాలు కాగా అందరికీ %శ% రే లు తీసి ప్రథమ చికిత్స చేసి పంపారు. జిల్లా వైద్యాధికారి డా. రజిత పరామర్శించారు.జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కుమార్ జా క్షతగాత్రులకు అవసరమయిన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు.స్థానిక ఎం ఎల్ ఎ విప్ ఆది శ్రీనివాస్ సూపెరిండెంట్ డా.పెంచలయ్య కి ఫోన్ చేసి వారికి అవసరమయిన వైద్యం అందించాలని తెలియజేసారు . వైద్యులు డా పెంచలయ్య,డా.అనిల్,డా.చారి,డా.పరమేశ్వరి ఇతర సిబ్బంది సేవలు అందించారు.

## ఇంటర్, పదవ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



**కల్వకుర్తి ఫిబ్రవరి 11 మన వార్త ప్రతినిధి**

**-తెలంగాణ ఎన్నికల కమిషనర్ కు సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో వినతి...**

సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి.ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటై పద్నాలుగు నెలలు గడుస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం కాలయాపన చేస్తూ, క్లిష్టమైన పరీక్షల సమయంలో ఎన్నికలు నిర్వహించడం విడ్డూరమని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. మంగళవారం సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ మరియు తాజా మాజీ సర్పంచులతో కలిసి హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘానికి పలు అంశాలపై విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఎన్నికల సంఘం సంయుక్త కార్యదర్శి జయసింహ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు తొలి మెట్టైన పదవ తరగత,ఇంటర్ పరీక్షల సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవద్దని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ఎన్నికల నిర్వహణతో విద్యార్థులు విద్యాభ్యాసంపై ఏకాగ్రత కోల్పోతారని మరియు తీవ్ర ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉన్నందున పరీక్షలు ముగిసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని అభ్యర్థించారు. అదేవిధంగా గడిచిన ఐదు సంవత్సరాలలో గ్రామపంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి , వాటి తాలూకు బిల్లులు అందక సర్పంచులు ఆర్థికంగా కుదేలైపోయారని అన్నారు. వెంటనే సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి, ఎన్నికలు నిర్వహించాలని ఈసీని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ బిల్లులు చెల్లించకుండా రేవంత్ సర్కార్ సర్పంచులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, ఎన్నికల ముందు సర్పంచులను ఆదుకుంటామని హామీ ఇచ్చిన రేవంత్ సర్కార్ ఎన్నికలయ్యాక మాట తప్పడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని, ఖచ్చితంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి, ఎస్సీ వర్గీకరణలో తగు న్యాయం చేసి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం నేతలు బాలరాజ్ ముదిరాజ్,బొజ్జ రామేశ్వర్ రెడ్డి, ప్రకాశ్, పెద్దపల్లి రమేష్,చంద్ర శేఖర్, ప్రఫుల్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టబద్రులారా ప్రశ్నించే గొంతుకే పట్టం కట్టండి..



**-బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి సతీమణి గోదావరి విజ్ఞప్తి..**

**-శంకరపట్నం మండలంలో ప్రచారంలో పాల్గొన్న బిజెపి శ్రేణులు..**

**శంకరపట్నం:ఫిబ్రవరి11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

పట్టభద్రుల పక్షాన ప్రశ్నించే గొంతుకే పట్టం కట్టి శాసనమండలిలో అవకాశం కల్పించాలని బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి సతీమణి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి పిలుపునిచ్చారు. శంకరపట్నం మండల కేంద్రంలో పలు విద్యాసంస్థలతో పాటు మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించిన ఆమె మాట్లాడారు..ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి, నిరుపేద పిల్లలకు స్వంత డబ్బులతో చదువులు చెప్పించి,కరోనా సమయంలో ఎంతోమందికి నిత్యవసరకులు పంపిణీ చేసిన సామాజిక సేవకుడు అంజి రెడ్డి అని అలాంటి వ్యక్తి యువకుల పక్షాన కొట్లాడిన బిజెపి పార్టీ నుండి పోటీ చేస్తున్న సందర్భంగా పట్టభద్రులు ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె మండల పట్టభద్రులను కోరారు.ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను ఆగం చేసి ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,నిరుద్యోగ భృతి ఇస్తానని,యువతులకు స్కూటీలు పంపిణీ చేస్తానని, మహిళలకు 2500 ఇస్తానని, ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారం ఇస్తానని చెప్పి ఇవ్వకుండా మోసం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, అలాంటి కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి లేక విద్యాసంస్థల యజమాని,పైసల మనిషి అయినటువంటి నరేందర్ రెడ్డిని పోటీలో పెట్టిందని, ఎంతో మంది విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నిర్దాక్షిణ్యంగా ఫీజులు వసూలు చేసిన చరిత్ర నరేందర్ రెడ్డిది అని వారి విద్యాసంస్థలలో చదివిపించిన తల్లిదండ్రులే చేబుతున్నారని పేర్కొన్నారు.ఢిల్లీలో సామాన్య ప్రజలే కాంగ్రెస్ పార్టీని ఖతం చేశారని విద్యావంతులు మేధావులు అయినటువంటి పట్టభద్రులు ఆలోచించి బిజెపికే ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప,జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్, ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య,నాయకులు దాసారపు నరేందర్,కొయ్యడ అశోక్ యాదవ్,జంగ జైపాల్ రాసమల్ల శ్రీనివాస్,కొయ్యడ కుమార్ యాదవ్,చెర్ల శ్రీనివాస్,అంతం రాజిరెడ్డి బిజిలి సారయ్య,కనకం సాగర్, బొజ్జ సాయి ప్రకాష్, పెసరి వీరార్జున్,పోతునూరి రాజు,కొండల్,నిమ్మశెట్టి సంపత్,దాసరి సంపత్,గూళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య సభ్యులతోనే వెదురు సాగు అదనపు కలెక్టర్ విద్యా చందన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 11 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: రాష్ట్రంలోని 5 జిల్లాల లో ( భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ ) జిల్లాకు వెయ్యి మంది చొప్పున 5000 మంది మహిళా సమాఖ్య సభ్యులచే వెదురు సాగు ప్రయోగాత్మకంగా చేపట్టేందుకు,గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్ణయించడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రెండవ రోజు ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వెదురు సాగు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. జిల్లాలోని చంద్రుగొండ, ములకలపల్లి, గుండాల మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద తీసుకోవడం జరిగిందని ఈ మండలాల్లోని 1000 మంది మహిళా సమాఖ్య సభ్యులను గుర్తించి వారికి వెదురు సాగు పై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వీరికి ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు సరఫరా నిర్వహణ కోసం నిధులు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. వెదురు మొక్కలు నాటిన తర్వాత నాలుగు సంవత్సరాలకు దిగుబడి ప్రారంభమవుతుందని, అప్పటి నుండి 80 సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరం వెదురు దిగుబడి అమ్మడం ద్వారా రైతు ఆదాయం గడించవచ్చని తెలిపారు. ఇందుకు సంబంధించి సర్టిఫికెట్, మార్కెటింగ్ కు సంబంధించి సెర్ప్, ఇండస్ట్రీ సంస్థ సాంకేతిక సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ నీలేష్, మూడు మండలాల డీపీఎంలు, ఏ పీ ఎం లు, సీసీలు, ఏపీవోలు, ఎఫ్ పి ఓ లు, బి ఓ డి లు, ఉద్యానవన శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ అధికారులు రమ్య, శ్రీకాంత్, సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత లక్ష్యం వైపు దూసుకెళ్లాలి




**-ఎంపీడీవో కర్ణాకర్ రెడ్డి..**

**హసన్ పర్తి ఫిబ్రవరి 11(మనవార్త ప్రతినిధి):** యువత లక్ష్యం వైపు దూసుకెళ్లాలని హసన్ పర్తి ఎంపీడీవో కర్ణాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోనీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మంగళవారం నెహ్రూ యువకేంద్రం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విజేతల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎంపీడీవో కర్ణాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు.యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గం వైపుగా పయనించాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా సమాజంలో గౌరవంగా జీవించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సునీత, ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి, విజయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు శీలం పార్థసారధి, వాసు దేవరావు, పూర్వపు వాలంటీర్ మండ రాజేష్, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం అధికారి బానోతు దేవీలాల్, ఆఫీసు సిబ్బంది సిహెచ్. రాజేశ్వరరావుతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన యువతీ యువకులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన సింగాపురం బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాలు..



**హుజురాబాద్, ఫిబ్రవరి 11( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ మండలం సింగాపురం గ్రామంలోని శ్రీ పద్మ గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో 29వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలు మూడు రోజులపాటు కన్నుల పండుగగా జరగనున్నాయి. చివరి రోజైన బుధవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరగనుంది. మొదటిరోజు పూజా కార్యక్రమంలో భాగంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, భక్తుల గోవింద నామ స్మరణ మధ్య నిర్వహించిన కార్యక్రమాలు భక్తులను ఆకట్టు కున్నాయి. పూజా కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. బ్రహ్మత్సవాలను పురస్కరించుకొని దేవాలయాన్ని పూలమాలలతో సుందరంగా అలంకా రించారు. ఉత్సవమూర్తులను, స్వామివారి, అమ్మవా రికి ప్రత్యేక అలంకరణలు చేశారు. భక్తుల గోవింద నామ స్మరణ మధ్య ఉత్సవమూర్తులను రథం లో ఊరేగించారు. బుధవారం ఉదయం జరిగే కళ్యాణోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసారు.

## పదోన్నతి పాటు బాధ్యతను కూడా పెరుగుతాయి



**–వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్...**

**హానుమకొండ జిల్లా ఫిబ్రవరి 11(మనవార్త ప్రతినిధి ):** పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ సిపి పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఏ.ఎస్.ఐ లుగా విధులు నిర్వహిస్తూ ఎస్.ఐలు పదోన్నతి పొందిన సంపత్, యాదగిరి, విజయ్ కుమార్ లు మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ మార్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులతో మాట్లాడుతూ వీలైనంత వరకు ప్రజలకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు భంగం కలిగించే రీతిలో వ్యవహరించవద్దని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## మూడు సంవత్సరాల పోరాట ఫలితమే నేడు రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు

**–న్యాయవాది మోరే శ్రీనివాస్..**

**శంకరపట్నం:ఫిబ్రవరి11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

మూడు సంవత్సరాల పోరాట ఫలితంగానే మొలంగూర్ ఎక్స్ రోడ్డు వద్ద నేడు రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు అయిందని మొలంగూర్ గ్రామ మాజీ సర్పంచ్ మోరే అనూష-శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా న్యాయవాది మోరే శ్రీనివాస్ మాట్లాడుతూ.. శంకరపట్నం,సైదాపూర్, వీణవంక మండలాలకు చెందిన పలు గ్రామాల గ్రామ పంచాయతీల నుండి తీర్మానాలు సేకరించి మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద ఎక్స్ ప్రెస్ బస్సుల కోసం రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు విన్నవించినట్లు తెలిపారు. ఈ విన్నపంతోనే కరీంనగర్ రీజియన్ పరిధిలోని అన్ని డిపోల ఎక్స్ ప్రెస్ బస్సులు క్రాస్ రోడ్డు వద్ద ఆపాలని డిపో మేనేజర్లకు డిప్యూటీ రీజినల్ మేనేజర్ బి రాజు ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. దీంతో మొలంగూర్ గ్రామస్తులతో పాటు వీణవంక,సైదాపూర్ మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత...

**గంభీరావుపేట ఫిబ్రవరి 11 మన వార్త ప్రతినిధి**

తేదీ 11-02-205 రోజున ఉదయం 11 గంటల ప్రాంతంలో పోలీసు వారు గోరంటల గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా గ్రామానికి చెందిన మహమ్మద్ అస్లం %ం/శీ% గౌస్ బాషా 29 సంవత్సరాలు కులం ముస్లిం ఇసుకను ట్రాక్టర్ లో తీసుకొని ఎదురుగా వస్తుండగా అతని ఆపి అనుమతి పత్రాలు చెక్ చేయగా ఇసుక అనుమతి ఒక టాక్టర్కు ఉండగా మరొక ట్రాక్టర్ ట్రైలర్ తో ఇసుక రవాణా చేస్తున్నాడు మహమ్మద్ మహమ్మద్ అస్లాం అంగవైకల్యంతో ఉన్నాడు ఇతడికి డ్రైవింగ్ లైసెన్స్ లేదు ఇతడు ఇతని తండ్రి ఆదేశాల మేరకు ఇసుకను రవాణా చేస్తున్నాడు. ఇసుక అనుమతికి ఒక ట్రాక్టర్ ట్రైలర్, రవాణాకు మరొక ట్రాక్టర్ ట్రైలర్ ఉపయోగించినందుకు మరియు అంగవైకల్యంతో వుండి ట్రక్టర్ నడిపినందుకు గాను గోరంటాల గ్రామానికి చెందిన మొహమ్మద్ అస్లాం మరియు ఇతని తండ్రి గౌస్ పాషాపై ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగింది

## పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ



**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 11 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

ఇల్లంతకుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎస్.వీరారెడ్డి,టీ.సాంబశివుడు,ఆర్రమణారెడ్డి అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కూనబోయిన వినోద ఆధ్వర్యంలో168 విద్యార్థులకు దాదాపు 50వేల రూపాయల విలువగల షూస్ ను అందజేశారు. ఈ సందర్బంగా మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో బాగా చదివి తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమం లోపాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమలత,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు మహేష్ చంద్ర,మధుసూదన్ రావు,అనిల్ కుమార్,ప్రదీప్ రెడ్డి,సంపత్ రావు, సత్తయ్య, మంజుల,సునీత,పుష్పలత,కవిత సుజాత దేవి విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ విధులపై సంపూర్ణ అవగాహన ఉండాలి



**–సీపీఓ, మ్యాన్ పవర్ అండ్ ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి..**

**–పీఓలు, ఏపీఓల శిక్షణ తరగతులు...**

**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 11 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సీపీఓ, మ్యాన్ పవర్ అండ్ ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాహా ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం మొదటి విడుత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఓ మాట్లాడారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందని తెలిపారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు కొంత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవహరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువులోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి టోకెన్ నెంబర్లు అందించి ఓటింగ్ చేయించాలని ఆదేశించారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులను పీఓలు తమ పర్యవేక్షణలో ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత పీఓలదేనని స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలోహా వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ దే సందర్భంగా పీఓలు, ఏపీఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలపై మాస్టర్ ట్రైనర్లు మహేందర్ రెడ్డి, శ్రీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో పీఓలు మొత్తం 42 మంది, ఏపీఓలు 42, ఓపీఓలు 97, మైక్రో అబ్జర్వర్స్ 17 కేటాయించగా, కామన్ పోలింగ్ కేంద్రాలు 07, జనరల్ పోలింగ్ కేంద్రాలు 27 ఏర్పాటు చేయనున్నారు. శిక్షణ తరగతుల్లో డీడబ్ల్యూఓ, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి లక్ష్మీరాజం, పీఓ, ఏపీఓలు, ఓపీఓలు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామీ దేవాలయ వార్షికోత్సవ వేడుకలలో జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 11 ( మన వార్త ప్రతినిధి )**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీ లో శ్రీ అభయాంజనేయ స్వామీ దేవాలయ వార్సికోత్సవము సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ తో పాటు గా అశోక్ గౌడ్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్ లకి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాల తో సత్కరించి స్వామి వారి ఆశీస్సులను ఆలయ అర్చక బృందం అందించారు. ఈ కార్యక్రమంలో అభయాంజనేయ స్వామీ ఆలయకమిటీ అధ్యక్షులు ఉప్పరి.శేఖర్ సాగర్, నాయకులు వెంకటేష్ గౌడ్, మల్లేష్ ముదిరాజ్ తదితరులు వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

### ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్ ట్రస్మా వారు నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల

## ప్రేరణ సదస్సు బికార్యక్రమానికి ముఖ్య అతిథులుగాటాస్క్




సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మరియు ప్రముఖ మోటివేష్నల్ స్పీకర్ మహేందర్ గురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ వ్యాప్తంగా 20 కి పైగా స్కూల్స్ నుండి 1200 మంది వరకు విద్యార్థులు పాల్గొన్నారు. 1200 మంది విద్యార్థులందరికీ ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఎగ్జామ్స్ కిట్(ప్యాడ్స్ %ఽ% పెన్స్) పంపిణీ చేయడం జరిగింది. ఈ సంధర్బంగాసుంకిరెడ్డి రాఘవేందర్ మాట్లాడుతూవిద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికబద్దంగా చదువుతూ ఉన్నత శిఖరాలను చేసుకోవాలని తెలుపుతూ పదవ తరగతి పరీక్షల్లో నియోజకవర్గ వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చేలా ఉపాద్యాయులు విద్యార్థులకు విలువైన సూచనలు అందించాలనితెలియజేశారు. ఇంత చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేసి ఐక్యత ఫౌండేషన్ భాగస్వామ్యం చేసినందుకు ఉపాధ్యాయుల బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించి విజయవంతం చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ట్రాస్మా తరుపునుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఆమనగల్ ఎం.ఇ.ఓ.పాండు తలకొండపల్లి ఎం.ఇ.ఓ చాంప్ల నాయక్ తో పాటు.ట్రస్మా స్టేట్ అడ్వైజర్స్ వెంకటయ్య,చుక్క అల్లాజి గౌడ్,నిరంజన్,ఆమనగల్ ట్రస్మా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ శివలింగం,ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, ట్రెసరర్ రమేష్, ట్రస్మా సభ్యులు మహమూద్,సుదీర్ రెడ్డి,శేఖర్,వెంకటేష్, తిరుమలేశ్,ఆంజనేయులు,శ్రీనివాస్,అశోక్ రెడ్డి,సువర్ణ గోవర్ధన్ రెడ్డి,జంగయ్య,చంటి,మల్లేష్,బిజ్జు,రమేష్,లతో పాటు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేంద్ర గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,చంద్రశేఖర్,అభినవ్ రెడ్డి,రాజశేఖర్,కొండల్ రెడ్డి,కృష్ణ యాదవ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత...




**–ఎస్సై శ్రీకాంత్ గౌడ్...**

**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 11 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

మండలంలోని పోతూర్ బిక్కవాగునుండి ఇల్లంతకుంటకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. కందికట్కూర్ గ్రామానికి చెందిన రంగు రజినీకాంత్,మామిండ్ల పర్శరాములు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ట్రాక్టర్ లను పట్టుకొని వారి ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## వెంకటేశ్వర స్వామికి లక్ష మల్లెల తో అర్చన..



**జమ్మికుంట, ఫిబ్రవరి 11( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సప్తదశ బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారికి లక్షమల్లె తులస్యార్చన అత్యంత వైభవంగా నిర్వహించారు. లక్ష మల్లెలు తులసి దళాలను ఆలయ ప్రధాన అర్చకులు హరికృష్ణ ఆచార్యులు, కృష్ణమాచార్యుల ఆద్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణలు మంగళ వాయిద్యాల తో స్వామివారికి సమర్పించారు. అర్చనలో మహిళలు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకుని తరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ముక్కా జితేందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో శ్రీవారి రథోత్సవం నిర్వహించారు. గోవిందా నామ స్మరణతో దేవాలయ%శీ% మారుమోగింది.